తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

సోమవారం

19 అక్టోబర్ 2026


## వృథాగా పోతున్న తాగునీరు..

# పట్టించుకునే నాథుడే లేడు!

- ట్యాంకర్ నిండినా మోటార్ బంద్ చేయని వైనం
- రోజూ వేల లీటర్ల నీరు నేలపాలు..
- అధికారుల, ప్రజాప్రతినిధుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం





మొగుడంపల్లి, అక్టోబర్ 18(జనంసాక్షి): మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలో తాగునీటి వృథా అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ నిండిపోయినా మోటారును బంద్ చేయకపోవడంతో నీరు వృథాగా పట్టింపులేకుండా పోతోంది. గ్రామంలో నీళ్ల పట్టే వాటర్ ట్యాంకర్ నిండిపోయినా మోటారు ఆపకపోవడంతో నీరు పొంగిపొర్లుతూ రోడ్డుపైకి చేరుతోంది.

**వేల లీటర్లు నేలపాలు...**

ట్యాంకర్ వద్ద సరైన పర్యవేక్షణ లేకపోవడంతో లీకేజీలు, ఓవర్‌ఫ్లో కారణంగా ప్రతిరోజూ వేల లీటర్ల విలువైన తాగునీరు వృథాగా పోతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ట్యాంకర్ నుంచి బయటకు వచ్చిన నీరు గ్రామ వీధుల్లోకి చేరడంతో రోడ్డుపై బురద ఏర్పడుతోంది. పలుచోట్ల నీరు నిలిచిపోవడంతో రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. దీంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటిని పొదుపుగా వినియోగించాల్సిన సమయంలో ఇలా నీరు వృథా కావడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

**నీటి కోసం ప్రజలు తిప్పలు.. ఇక్కడ మాత్రం వృథా!**

ఒకవైపు వేసవి, మరోవైపు నీటి సమస్యలతో అనేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ఇక్కడ మాత్రం తాగునీరు వృథా అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. నీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### యాసంగిలో వరి సాగు

## తగ్గించాలి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

- నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



మిగతా 9లో..

మెదక్ బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి): ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున 2026--27 యాసంగి సీజన్‌లో వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు చేపడుతూ, నీటి లభ్యత ఆధారంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

### సోమవారం నిర్వహించే

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు



గద్వాల నడిగడ్డ, ఆగస్టు 18(జనంసాక్షి); జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా అధికారులు పరిపాలనా సంబంధిత విధుల్లో నిమగ్నమై ఉండనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ప్రజావాణి కోసం జిల్లా కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని సూచించారు.

### ఔత్సాహిక ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం

## పోటీలకు యువతకు ఆహ్వానం: ఎస్పీ వినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 18(జనంసాక్షి): శాంతిభద్రతల పరిర క్షణలో సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ వీరమరణం పొందిన అమర పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఒక ప్రకట నలో తెలిపారు. ఈ పోటీల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, సేవలు, విధి నిర్వహ ణలో చూపే ధైర్యసాహ సాలు, సమాజ భద్రత కోసం చేపట్టే కార్యక్రమా లను ప్రతిబింబించే విధంగా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలింలను రూపొందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా లోని ఆసక్తి గల యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిలిం రూపకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పోటీల్లో పాల్గొనే వారు పోలీసులకు సంబం ధించిన అంశాలపై తీసిన మూడు ఫోటోలను, మూడు నిమిషాలకు మించని నిడివి గల షార్ట్ ఫిలింను సమర్పించాలని సూచించారు. ఫోటోలు 10×8 అంగుళాల సైజులో ఉండాలి. ఫోటోలు, షార్ట్ ఫిలింను తమ పూర్తి వివ రాలతో పాటు పెన్‌డ్రైవ్‌లో పొందుపరిచి ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా ఎస్పీ కార్యాలయంలో పోలీసు పిఆర్ఓకు అందజేయాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిలింలు, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుం దని పేర్కొన్నారు. పోలీసుల సేవలు, త్యాగాలను సృజనాత్మకంగా ప్రజలకు తెలియజేసే ఈ పోటీల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- ఆరు వేదికలపై ఆటపాటలు.. విద్యుద్దీపాలతో కాంతులీనిన కింది బజార్ చెరువు కట్ట
- అలరించిన కళాకారుల ఆటపాటలు, ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన ఫోక్ సింగర్ కనకవ్వ పాటలు
- బతుకమ్మ ఆడి సందడి చేసిన జయా రెడ్డి , నిర్మలా జగ్గారెడ్డి, కుటుంబ సభ్యులు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎనిమిది టన్నుల పూలతో 32 అడుగుల మహా బతుకమ్మ





మిగతా 9లో..





సంగారెడ్డి, అక్టోబర్ 18 (జనంసాక్షి): రంగురంగుల పూల సోయగాలు, బతుకమ్మ పాటలు, మహిళల ఆటపాటల కోలాహలం నడుమ సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ పెద్ద చెరువు కట్టపై ఆదివారం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూల బతుకమ్మలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుద్దీపాల అలంకరణలతో చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. వేడుకల్లో ఎనిమిది టన్నుల పూలతో రూపొందించిన 32 అడుగుల మహా బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 16 టన్నుల ఉక్కుతో నిర్మించిన ఆకృతిని వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. భారీ బతుకమ్మను తిలకించేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన మహిళలు బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేందుకు చెరువు కట్ట పొడవునా ఆరు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. వేదికలపై కళాకారుల ఆటపాటలు, జానపద గీతాలు అలరించాయి. ఫోక్ సింగర్ కనకవ్వ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ట్రస్ లైటింగ్, భారీ తెరలు, ఫ్లడ్‌లైట్ టవర్లు, విద్యుద్దీపాల వెలుగులతో చెరువు కట్ట పరిసరాలు కాంతులీనాయి. గత పది రోజులుగా పట్టణంలో చేపట్టిన విద్యుద్దీపాల అలంకరణలు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. సాయంత్రం వేడుకల ప్రాంగణానికి చేరుకున్న జగ్గారెడ్డి ఏర్పాట్లను పరిశీలించి సంబరాల్లో

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ



## మక్తల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు.. పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు



**మక్తల్, అక్టోబర్ 18(జనంసాక్షి):** మక్తల్ పట్టణంలోని రామ్‌లీలా మైదానంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో భాగస్వాము లయ్యారు. రంగురంగుల పూలతో అందంగా అలంక రించిన బతుకమ్మల మధ్య మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగను ఉత్సా హంగా జరుపుకున్నారు.

**ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..** బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతి బింబమని పేర్కొ న్నారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, తరతరాలుగా వస్తు న్న ఈ సంప్రదా యాన్ని భావితరా లకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మక్తల్ పట్టణంలో కులమతాలకు అతీతంగా అన్ని పండు గలను కలిసిమెలిసి జరుపుకోవడం మంచి సంప్ర దాయమని మంత్రి పేర్కొన్నారు.

దసరా సందర్భంగా రావణ దహన కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో పాటు, బతు కమ్మ వేడుకల్లోనూ అదే స్థాయిలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తూ ప్రజల మధ్య ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు. తెలంగాణ ఆడపడు చులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతో షాలు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.

మక్తల్‌లో పండుగలు ఐక్యతకు, సామరస్యానికి వేది కలుగా నిలవడం అభినందనీయమని మంత్రి తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, వైస్ ఛైర్ పర్సన్ శైలీ రెడ్డి, కౌన్సి లర్లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఆటోబోల్తా.. పలువురికి గాయాలు



**మహమ్మదాబాద్, అక్టోబర్ 18(జనంసాక్షి):** మహమ్మదాబాద్ మండల ఆదివారం రాత్రి ఆటో బోల్తా పడిన ఘటనలో పలువురు యువకులు గాయాలైన నంచర్ల గ్రామ పరిధిలో ఘటనచోటుచేసుకుంది.

**స్థానికుల కథనం ప్రకారం..** నంచర్లకు చెందిన వ్యక్తి దేశాయిపల్లికి చెందిన యువకులను ఆటోలో ఎక్కించుకుని, గాధిర్యాల్ వైపు వెళ ఎదగా మార్గమధ్యంలో ఆటో అదుపుతప్పి మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు యువకులకు గాయాలయ్యాయి.

క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలిం చారు. ప్రమాద తీవ్రతకు ఆటో అద్దాలు పగిలి వాహనం నుజ్జునుజ్జ యింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పెద్దాపూర్‌లో వాలీబాల్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్



**వెల్దండ, అక్టోబర్ 18 (జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పెద్దాపూర్ సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ అన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వెల్దండ మండలం పెద్దాపూర్‌లో వాలీబాల్ పోటీలను ప్రారంభించి, నిర్వాహకులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అంద జేశారు.

అనంతరం గ్రామంలోని హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై చక్రవర్తి గౌడ్ ఏర్పాటు చేసిన 'చద్దన్నం' అల్పాహార హోటల్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాగి జావ, ఘట్కు, జొన్న సంకటి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి, కే.వై.గిరి, భిక్షపతి,అనిల్,సుదర్శన్, ఉష్ణమాచారి, రామా నందం, యాదయ్య,మల్లయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతాపూర్‌లో ఘనంగా చండీయాగం, హోమం.!







**బాలానగర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బాలానగర్ మండలంలోని గౌతాపూర్ గ్రామంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకుని చండీయాగం, హోమం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని , ఆంజనేయస్వామి, వీరనాగమ్మ, దేవాలయాల సమీపంలో ఏర్పాటు చేసిన మండపాలలో ఆదివారం నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి గ్రామస్తులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వేద పండితుల ఆధ్వర్యంలో చండీయాగం, హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్, ఉప సర్పంచ్ యాదయ్య, యాగ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం గ్రామ పెద్దలు సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి దంపతులు చండీయాగంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించి గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు అన్నదానం

చండీయాగం, హోమం అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని విజయ్ భాస్కర్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు గ్రామ ప్రజల ఐక్యతను

## శాంతినగర్‌లో వైభవంగా దుర్గాదేవి అలంకరణ



**వడ్డేపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** శాంతినగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. పూజారులు వినయ్ కౌశల్, నవీన్ స్వామి, లక్ష్మణ్ స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం చిన్నారుల సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం, అల్పాహారం అందించారు. ప్రజలు ఆయురారోగ్యాల తో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

## ఆరేళ్లుగా ఆడపడుచులకు బతుకమ్మ పూల పంపిణీ





- సంస్కృతి పరిరక్షణలో అల్లాపూర్ సర్పంచ్ ప్రత్యేక చొరవ
- మహిళలు ఉత్సాహంగా బతకమ్మ సంబరాలు

**మునిపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీ కగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్క రించుకొని సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండ లం అల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ నారా యణ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపడుచు లకు బతుకమ్మ పూలను పంపిణీ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా ప్రతి బతుకమ్మ పండుగ సందర్భంగా తన సొంత ఖర్చులతో గ్రామంలోని మహిళలకు బతుకమ్మ పూలను అందిస్తూ నారాయణ తన సేవాభావాన్ని చాటుకుంటున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగ సంబురాల్లో గ్రామ మహిళలు ఆనందంగా పాల్గొనేలా ఆయన చేస్తున్న కృషిని గ్రామ స్థులు అభినందిస్తున్నారు.

మన సంస్కృతి.. మన సంప్రదాయం.. మన బతుకమ్మ.. మన ఆత్మగౌరవం అనే నినా దంతో అల్లాపూర్ గ్రామ ఆడపడుచులంద రికీ సర్పంచ్ నారాయణ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## లింగారెడ్డిపల్లిలో ఘనంగా ఎల్‌పీఎల్-5 క్రికెట్ ప్రారంభం



**వెల్దండ, అక్టోబర్ 18 (జనంసాక్షి):** విజయదశమి సందర్భంగా వెల్దండ మండలం లింగారెడ్డిపల్లిలో లింగారెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) ఐదో సీజన్ క్రికెట్ టోర్నీ ఘనంగా ప్రారంభమైంది. సర్పంచ్ మహ్మద్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారం భోత్సవానికి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశదీప్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు తాండ్ర సాయిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. క్రీడాకారులకు టీషర్టులు అందజేసి, ఆశదీప్ రెడ్డి టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. టైగర్ టైటాన్స్, పవర్ హిట్టర్స్ జట్లు తలపడ్డాయి. యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత పెంపొందిం చేందుకు ఏటా టోర్నీ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్ర మంలో నిర్వాహకులు,ప్రజాప్రతినిధులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు ఎంబీబీఎస్ సీటు



**నారాయణపేట, అక్టోబర్ 18 (జనం సాక్షి):** పేదరికాన్ని అధిగమించి నారా యణపేట మండలం అమ్మిరెడ్డిపల్లి (బోయిన్‌పల్లి) గ్రామానికి చెందిన కప్పలి నర్సింలు, లక్ష్మి దంపతుల కుమార్తె నందిని ఎంబీబీఎస్ సీటు సాధించింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని టీఆర్ ఆర్ మెడికల్ కళాశాలలో వైద్య విద్య అభ్యసించే అవకాశం దక్కించు కుంది. నందిని విజయంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమ య్యాయి. తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆంజనేయులు, పలువురు వైద్యులు నందినికి శు భాకాంక్షలు తెలిపారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవం, ప్రకృతి ప్రేమకు ప్రతీక బతుకమ్మ

- మెదక్ జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు
- మాజీ ఉపసభాపతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి




**మెదక్ బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మాజీ ఉపసభాపతి ఎం.పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని పేర్కొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, ఆడపడుచులంతా కలిసి ఆటపాటలతో పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, చెట్లు, పుట్టలు, పూలను ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రకృతి ప్రేమకు, మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగకు విశేష ప్రాధాన్యతనిస్తూ అధికారికంగా నిర్వహించడంతో పాటు, ఏటా ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించేలా బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రతిపల్లె అభివృద్ధి బిజెపి పార్టీతోనే.. సాధ్యం

- చేవెళ్ల ఎంపీ, కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- గ్రామాలలోని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**మహమ్మదాబాద్,అక్టోబర్ 18(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు ఆదివారం మహమ్మదాబాద్ మండలంలోని, వెంకట్‌రెడ్డిపల్లి, మంగంపేట, మంగంపేట తండాల్లో సీసీ రోడ్లు,తాగునీటి బోర్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు.గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర నాయకుడు, డాక్టర్ వెన్న ఈశ్వరప్ప,బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు.రమేష్, మండల అధ్యక్షుడు మూస నరసింహులు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,శంకర్ నాయక్,గిరమోని శ్రీనివాసులు, ఏవీ రాములు,మిట్ట పరమేశ్వర్ రెడ్డి,జిల్లా నాయకుడు కురువ కృష్ణ,వెంకట్ రెడ్డిపల్లి,సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ,ముందలి తండా సర్పంచ్ రాకేష్,కుదుముల రాజు,ముచల సురేష్,చౌదరి శ్రీనివాసులు,బిజెపి నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్ రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం సోదరుడు
# ఎనుముల కృష్ణారెడ్డికి ఘన సన్మానం



**వెల్దండ, అక్టోబర్ 18 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలో సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డిని డీసీసీ ఉపాధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డి ,ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,రిటైర్డ్ టీచర్ కృష్ణారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## అమ్మవారి
# నామస్మరణతో మార్మోగిన గోపాలపేట




**గోపాలపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** గోపాలపేటలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామంలోని మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడుతూ బొడ్డెమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ వీధులు అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు ప్రతిరోజూ భక్తులకు అన్నదానం చేస్తున్నారు. భక్తి, సంప్రదాయం, సేవాభావంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## చేర్యాల
# మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ



**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** చేర్యాల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ ముగింపు సందర్భంగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసి, ఐదు రకాల సద్దులు, పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చెరువుల వద్ద విద్యుత్ దీపాలు, బతుకమ్మ నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు పాల్గొని వేడుకలను జరుపుకున్నారు.

## అభివృద్ధి పనులు
# ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** రాజాపూర్ మండలం గుండ్లపొట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటి నుంచి విద్యావంతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇంజనీర్లు ఎదగాలన్నదే లక్ష్యమన్నారు. సమీపంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, కళాశాలలు, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాసయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భూలక్ష్మీ దేవి దేవాలయంలో
# పూజలు నిర్వహించిన సర్పంచ్



**రాజాపూర్, అక్టోబర్ 18(జనంసాక్షి):** మండల పరిధిలోని గుండ్లపొట్లపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మీ దేవి ఆలయంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు జరుపుకున్నారు. అందులో భాగంగా ఆదివారం సర్పంచ్ మాసయ్య,, వార్డు సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు భూలక్ష్మీ దేవి కి ప్రత్యేక పూజలు, హోమం, అన్నప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజా శేఖర్ రెడ్డి, ఆంజనేయులు, గోవర్ధన్, రఘుపతి , మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడలో బతుకమ్మ సంబరాలు



**కోహెడ, అక్టోబర్ 18 (జనంసాక్షి):** కోహెడ మండల కేంద్రంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఆటలాడారు. రామాలయం, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, మల్లన్న గుడి వీధులతో పాటు మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సంబరాలు జరుపుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

## గొర్రెల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ సరిత పిలుపు




**గద్వాల, అక్టోబర్ 18(జనంసాక్షి):** రాబోయే మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఛైర్మన్ బండారు సరితా తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఓటు నమోదు బాధ్యత: 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులందరినీ ఆన్‌లైన్ ద్వారా ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను కాంగ్రెస్ శ్రేణులు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాల ప్రచారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా బరిలో ఉన్న సామ రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, ఈ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన యువకుడు



**చేర్యాల, అక్టోబర్ 18(జనంసాక్షి):** పోగొట్టు కున్న ఫోన్‌ను తిరిగి అప్పగించి చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన ఆరుట్ల లింగం మానవత్వం చాటుకున్నాడు. ఆదివారం జమ్మిగడ్డ చౌరస్తా వద్ద వీరమ్మ అనే మహిళ ఫోన్ పోగొట్టుకుంది. అటుగా వెళ్తున్న లింగానికి ఫోన్ దొరికింది. మహిళ భర్త ఫోన్‌కు కాల్ చేయడంతో స్పందించిన లింగం, చౌరస్తా వద్దకు వచ్చి తీసుకోవాలని తెలిపాడు. దీంతో వీరమ్మ ఫోన్‌ను తిరిగి పొందింది. ఫోన్ అప్పగించిన యువకుడికి కృతజ్ఞతలు తెలిపింది. దొరికిన వస్తువులను తిరిగి ఇవ్వడమే తన ఆనందమని లింగం చెప్పడంతో పలువురు అభినందించారు.

## తుల్జా భవాని మాతకు
# పులిమామిడి రాజు దంపతుల పూజలు



**సంగారెడ్డి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మహారాష్ట్రలోని తుల్జాపూర్ తుల్జా భవాని మాత ఆలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పీఎంఆర్ ఫౌండేషన్ అధినేత పులిమామిడి రాజు, సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి మమత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని అభిషేకం, గొందళం నిర్వహించారు. అనంతరం రాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఎంఆర్ యువసేన నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముందుగానే హెచ్చరించిన పట్టించుకోని ప్రభుత్వం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**రాజాపూర్, అక్టోబర్ 18(జనంసాక్షి):** మండల పరిధిలోని నాన్ చెరువు తాండాలో ఒక కార్యక్రమానికి వెలుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కి దారిలో ఎండిన వరిచేను కనిపించగా, ఆ రైతును ఎందుకు ఇలా జరిగింది అని అడుగగా విద్యుత్ సరఫరా సరిగ్గా లేక నా పొంట ఎండుతుందని తెలిపారు. అక్కడే ఉన్న విలేకరులతో లక్ష్మారెడ్డి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని హెచ్చరించిన బీఆర్ఎస్ మాటలు ప్రజలు నమ్మలేరని, ఈరోజు ఈ పరిస్థితి నెలకొంది అని అన్నారు. కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం కట్టిస్తే చిన్న రిపేరు చేయిస్తే, నీటిని నింపి రైతులకు అందించే అవకాశం ఉన్నా కాంగ్రెస్ పార్టీ రాజా కీయం చేస్తూ కాలాయాపన చేస్తుందని అన్నారు. ఎలినో వస్తుంది వర్షాలు కురువవు అని నిపుణులు ముందస్తుగా హెచ్చరించినా ప్రత్యామ్నాయం ఆలోచించకుండా, ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు ఎలా అందించాలో ఆలోచన లేకుండా ప్రతిపక్ష పార్టీపై విమర్శలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బుచ్చిరెడ్డి, రమేష్ నాయక్, సత్తయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

## సాగునీరు, నిరంతర విద్యుత్‌పై స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలి



**తెలకపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** రైతుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలని బీజేపీ ఓబీసీ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, తెలకపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మంద చిన్నారెడ్డి ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు ఈర్ల పల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ వేసవి కాలంలో పంటలు వేయవద్దని రైతులకు సూచిస్తున్న ప్రభుత్వం, ముందస్తుగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఎందుకు సిద్ధం చేయలేదని వారు ప్రశ్నించారు. రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నప్పటికీ, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవడం బాధాకరమన్నారు. పంటలు వేయవద్దని సూచించడం సమస్యకు పరిష్కారం కాదని, రైతులకు ముందుగానే స్పష్టమైన ప్రణాళిక ప్రకటించి, సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాపై భరోసా కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రైతుల సమస్యలపై మాటలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, వారి పక్షాన బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించి, వ్యవసాయానికి అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మంద చిన్నారెడ్డి పాల్గొని రైతుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఘనంగా ఆయుధపూజ



**మల్దకల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** దసరా పండుగను పురస్కరించుకుని ధరూర్ మండలంలోని మన్నాపురం, అల్లపాడు, ద్యాగదొడ్డి, మార్లబీడు, ధరూర్ విద్యుత్ సబ్‌స్టేషన్లలో సిబ్బంది ఆయుధపూజ నిర్వహించారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు బి. వెంకట రాములు, బి. కృష్ణ ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రత్యేక పూజలు చేశారు. రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో లైన్‌మెన్ పరమేష్, భాస్కర్, విద్యుత్ ఆపరేటర్లు కృష్ణ, నవీన్, ఆనంద్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహా మందిరంలో ఘనంగా మహా పడిపూజ



**నిజాంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం బలకంచెలుక తండా పరిధిలోని శ్రీ విశ్వపాలిని జ్వాలా ముఖి శ్రీ సేవాలాల్ మహా మందిరంలో నాలుగో ఏడాది మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి మూడ్ లలిత కిషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు వివిధ తండాల నుంచి దుర్గాభవాని మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు నిర్వహించారు. మాల ధారుల పాదాలను కడిగి పూజించారు.

## కృష్ణవేణమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి):** వనపర్తి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గోనూరు రమేష్ తల్లి కృష్ణవేణమ్మ మృతికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంతాపం తెలిపారు. ఆమె స్వగృహానికి చేరుకున్న ఎమ్మెల్యే భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరె రాములు, ఎస్ఎల్ఎన్ రమేష్, జిల్లా జర్నలిస్టు కార్యదర్శి బ్రహ్మచారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి చెరువుకు మెట్లు నిర్మాణమే పాలకవర్గం లక్ష్యం

- ఆకునూరు ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ మెట్లు ప్రారంభం
- ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 18: గ్రామంలోని ప్రతి చెరువు వద్ద మెట్లు నిర్మించడమే పాలకవర్గం లక్ష్యమని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గ్రామంలోని ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మించిన మెట్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు బతుకమ్మ నిమజ్జనం కోసం చెరువులోకి సులభంగా దిగేందుకు వీలుగా ఎల్లమ్మ చెరువు వద్ద మెట్లు నిర్మించామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక్కో చెరువును ఎంపిక చేసి అన్ని చెరువుల వద్ద మెట్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. మండల ప్రజలకు, గ్రామస్తులకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కొరెడ్ల కౌసల్య మాధవరెడ్డి, వెలుగల లావణ్య రఘువీర్, ఉప సర్పంచ్ కదారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు అందె లక్ష్మీ, సూర అనిత సంపత్, జూపల్లి కార్తీక్ రెడ్డి, మహమ్మద్ అహ్మద్, తాటికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, స్వర్గం రాజేష్, గ్రామ పెద్దలు ఉల్లెంగల ఏకానందం, తాటికొండ రాములు, అందెనాని బాబు, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం..

- కేశవులు కుటుంబానికి ఎమ్మెల్యే అభినందనలు
- నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 18 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరి జీవితంలో సొంతింటి నిర్మాణం ఒక మధురమైన కల అని, ఆ కల నెరవేరి నూతన గృహంలోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామ పరిధిలోని గుంత తండాకు చెందిన కేశవులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశవులు కుటుంబ సభ్యులను అభినందించి, నూతన గృహంలో వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం కేశవులు దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణమ్మ మృతికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాళులు



**వనపర్తి రూరల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ప్రముఖ వ్యాపారవేత్త గోనూరు రమేష్ మాతృమూర్తి గోనూరు కృష్ణవేణమ్మ మృతికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాళులర్పించారు. ఆమె స్వగృహానికి వెళ్లి పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, సయ్యద్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సిపి



**మల్దకల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల సీపీ టంగుటూరి శ్రీను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు రవి ఆచారి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,మాజీ సర్పంచ్ నరేందర్,ఆరగిద్ద రాముడు, ఏఎస్ఐఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



**పాపన్నపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ వేడుక. మండల వ్యాప్తంగా పాపన్నపేట, కుర్తివాడ, దౌలాపూర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ అట్టహాసంగా జరిగింది. తంగేడు,గునుగు,బంతి వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ప్రధాన కూడళ్ల వద్ద చేర్చి మహిళాలు బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు.

## బగలాముఖి సేవాలో ఐఏఎస్ దేవసేన



**శివ్వంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ కళాశాలలు అలాగే సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఎ. దేవసేన ఐఏఎస్ ఆదివారం మండల కేంద్రమైన శివంపేటలో కొలువైన బగలాముఖి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్టీచైర్మన్ బగల ఉపాసకులు శాస్త్రుల లక్ష్మీ వెంకటేశ్వర శర్మ ఆమెకు అమ్మవారి చీరను ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## దుర్గ దేవిగా అమ్మవారి దర్శనం....



**పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటతో పాటు ఆయా గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అవతారంలో భక్తులకు ప్రత్యేక దర్శనం ఇవ్వడంతో ఉదయం సాయంత్రం భక్తుడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దుర్గాదేవి అవతారంలో ఆయా మండపాల నిర్వాహకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్నారు...

### దసరా ఉత్సవాలకు

## వెల్దండలో విస్తృత ఏర్పాట్లు



**వెల్దండ, అక్టోబర్ 18 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నల్లాల బావి వద్ద బోరు మోటారుకు మరమ్మతులు చేయించారు. వీధుల్లో పారిశుద్ధ్య పనులు, మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు చేపట్టారు. వెల్దండ గేట్ నుంచి గుండాల రహదారిపై గుంతలు పూడ్చించారు. బతుకమ్మ కుంటలో ట్యాంకర్లతో నీరు నింపించారు. భక్తులు, మహిళలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవిగా దర్శనమిచ్చిన ముమ్మాదేవి

### మాధవానంద సరస్వతి స్వామీజీ





**రాయికోడు, అక్టోబర్ 18 (జనంసాక్షి):** రాయికోడు బొమ్మదేవి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజు ఆదివారం ముమ్మాదేవి మహంకాళి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవాన్ నామస్మరణతో మనశ్శాంతి లభిస్తుందని, ప్రతి ఒక్కరూ భక్తితో నామస్మరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో దత్తు మహారాజ్, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# వనపర్తి పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ

### ప్రజలకు, పోలీసు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ డి.సునీత రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా సాయుధ దళ (డీఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లోని సాయుధ దళ కార్యాలయంలో ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం పోలీసు వాహనాలకు, రాజపేట శివారులోని పోలీసు పెట్రోల్ పంపు వద్ద ప్రత్యేక పూజలు చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హిందూ సంప్రదాయంలో ఆయుధ పూజకు విశిష్టమైన ప్రాముఖ్యత ఉందన్నారు. దైవాన్ని స్మరించుకోవడంతో పాటు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, పరికరాల పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటుకోవడమే ఈ పూజ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆయుధాలు రాజ్య రక్షణకు, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీక అని తెలిపారు.



దుర్గామాత ఆశీస్సులు ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి ముందస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత, అప్రమత్తత, క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ గిరిబాబు, సీఐలు ఓడీ రమేష్, సుగంధ రత్నం, నరేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ కుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతిలో బతుకమ్మ సంబరాలు



**శివ్వంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఎన్నో సంవత్సరాల నుండి దొంతి గ్రామంలో దొరవారి ఇంటి ముందు సాంప్రదాయంగా బతుకమ్మ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ బతుకమ్మలను ప్రత్యేకంగా భగవంతునితో సమానంగా కొలుస్తారు. మహిళలు దరూ బతుకమ్మ ఆడిన తర్వాత పార్వతీ పరమేశ్వరులకు పూజలు చేసి నిమజ్జనం కోసం స్థానికంగా ఉన్న కుందలమ్మ చెరువుల వద్దకు తీసుకెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. దొంతి సంస్థానం ముందు దొరసాని ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరుగగా ఇందులో వార్డు సభ్యులు బుద్దుల మమత భిక్షపతి, గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



**చిన్న శంకరంపేట్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని శంకరంపేట్ చందంపేట కొన్ని గ్రామాల్లో ఈరోజు సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోసామాజిక తెలంగాణ రిపోర్టర్ నరేష్, సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవిగా వాసవి మాత



**మల్దకల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రోజుకో అలంకారంలో పూజలు నిర్వహిస్తూ భక్తిని చాటుకున్నారు. వాసవి మాతను శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అలంకరణ పూజా దాతలు ఇల్లూరు అశోక్ అండ్ సన్ మల్దకల్, పుణ్యపూర్తి రాంప్రసాద్ అండ్ బ్రదర్స్ గద్వాల, నరహరి శ్రీనివాసులు అండ్ సన్ మల్దకల్,మనసాని నందన్ మల్దకల్,రాఘవేంద్ర మెడికల్ ఏజెన్సీ గద్వాల, నరహరి వెంకటేష్ అండ్ సన్ మల్దకల్,బిలకంటి అమర్నాథ్ అండ్ సన్ మల్దకల్,యు రాకేష్ అండ్ సన్ గద్వాల,గంగా సూగయ్య అండ్ సన్ దాసరిపల్లి పూజాదాతల సన్మాన అనంతరం వచ్చినటువంటి విలేకరులకు, వివిపిలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవిగా శ్రీ బంగారు మైసమ్మ



**జడ్చర్ల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐటీ బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 8వ రోజు ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు బంగారు మైసమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో ఒడిబియ్యం సమర్పించారు. పూజా కార్యక్రమంలో గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్, మధు మనీషా, పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**రాయికోడు, అక్టోబర్ 18, (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడుతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ మంచి మంచి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది ఆటపాటలు, కోలాటాలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనోత్సవం గావించారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో జగ్గారెడ్డి,

## నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సాయంత్రం వేడుకల ప్రాంగణానికి చేరుకున్న జగ్గారెడ్డి ఏర్పాట్లను పరిశీలించి సంబరాల్లో పాల్గొన్నారు. నిర్మల జగ్గారెడ్డి తన కుమార్తె జయారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు హాజరయ్యారు. మహిళలతో కలిసి నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకల్లో మహిళల ఆటపాటలు, పూల బతుకమ్మలు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### యాసంగిలో

## వరి సాగు తగ్గించాలి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

రైతులకు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించాలని, అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తనాలు, అక్రమ విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. డీపీపీకి ప్రత్యామ్నాయంగా ఎస్ఎస్‌పీ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.
ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు మార్క్‌ఫెడ్, సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహిస్తూ, పంటల మార్పిడి కార్యాచరణను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఐక్యంగా పండుగ జరుపుకోవాలి

## కుడి చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే





**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగలను పురస్కరించుకుని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని కుడి చెరువు వద్ద బతుకమ్మ పండుగ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండుగ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగ వచ్చిందంటే గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా మహిళలందరూ ఎంతో సంతోషంగా, భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగను జరుపుకుంటారని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మను గొప్ప సాంస్కృతిక వారసత్వంగా భావించి ప్రతి ఇంట్లో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ ప్రజలందరినీ ఐక్యంగా ఉంచడంతోపాటు పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రజల మధ్య ఏవైనా విభేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, అందరూ కలిసి సంతోషంగా పండుగ జరుపుకోవడానికి బతుకమ్మ దోహదపడుతుందని పేర్కొన్నారు. చేర్యాల ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, అక్కచెల్లెళ్లకు సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఊరంతా ఒక్కటై బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన పాలకవర్గం, సంబంధిత అధికారులను ఆయన అభినందించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# సద్దుల బతుకమ్మ వేళ కరెంటు కష్టాలు!

- బతుకమ్మ ఆడే సమయంలో విద్యుత్ అంతరాయం
- చేర్యాల ప్రజల ఇబ్బందులు..



**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడుకునే సమయంలో విద్యుత్ అంతరాయాలు ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పండుగ వేళ మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే సమయంలో కరెంటు సమస్యలు తలెత్తడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, చైర్మన్ పట్టించుకోలేదని విమర్శలు గుప్పిస్తున్నారు.

# నల్లవాగు ప్రాజెక్టు నీటి విడుదలను పరిశీలించిన ఎమ్మెల్యే



**సిర్గాపూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** నల్లవాగు ప్రాజెక్టు నుంచి సాగునీటి కాలువలకు నీటి విడుదలను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం పరిశీలించారు. అధికారులతో మాట్లాడి నీటి సరఫరా వివరాలు తెలుసుకున్నారు. చివరి ఆయకట్టు వరకు ప్రతి రైతుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలువల వెంట పర్యటిస్తూ నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, అక్రమంగా మోటార్ల ద్వారా నీటిని మళ్లించకుండా చూడాలని ఆదేశించారు. రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించుకుని, మిగిలిన నీరు ఇతర గ్రామాల రైతులకు అందేలా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని ఆకునూర్, ముస్త్యాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజా కార్యక్రమాల్లో ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాల్లో సుఖశాంతులు, ఐక్యత వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎంపీ రఘునందన్‌రావు

**అమీన్‌పూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు సూచించారు. అమీన్‌పూర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి రమేష్ ఆదివారం ఎంపీని మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా రమేష్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో పార్టీ అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**తూప్రాన్, అక్టోబర్ 18(జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని కాళీ దేవాలయం ఆవరణలో దేవీ నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారి సన్నిధిలో చండి హోమం రుద్రః స్వాహాకర మహా చండీయాగం నిర్వహించారు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి చండీహోన కార్యక్రమంలో పాల్గొన్నారు.. అమ్మవారిని మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . జన నాట్యమండలి కళాకారుడు గద్దర్ బిడ్డ వెన్నెల అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చెలిమెల రఘుపతి, బజారు చక్రవర్తి, పసుల నారాయణ, ఉడుత శ్రీనివాస్, చందు నిర్వాహకులు తాటి వెంకటేశం, రాముని గారి మహేష్ గౌడ్, శంకరంపేట నాగరాజుగౌడ్ , గడ్డం శ్రీనివాస్, బొద్దు శ్రీహరి రమ్య, మున్నా, సంతోష్ మొన్నె భాను ఆనంద్ శ్రవణ్ మధు నరసింహారెడ్డి పోతరాజు నాగరాజు , మాసాయి పేట సురేష్ గౌడ్,

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్ష



**కల్వకుర్తి,అక్టోబరు 18(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు,తెలంగాణ నైపుణ్యాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా దుర్గాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,, శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు.



ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు రమేష్ బాబు,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కలిమిచర్ల గోపాల్, కార్యదర్శి రాజు, సభ్యులు శ్రీధర్, శేఖర్, ముత్యాలు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంబురంగా బతుకమ్మ సంబరాలు



**సదాశివపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని వివిధ వార్డులలో ఆడపడుచులు ఒకే దగ్గర చేరి బతకములను పూజిస్తూ ఆటపాటలతో, భక్తిశ్రద్ధలతో పండగ జరుపుకున్నారు. తంగేడు పువ్వు గొప్పతనాన్ని గుర్తు చేస్తూ మధురమైన పాటలు ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజులు సంబరంగా సాగే పూల పండుగ ఆదివారంతో ముగిసింది. ఆటపాటలు అనంతరం బతకములను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

# మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.6.82 లక్షల ల్యాబ్ నిధులు మంజూరు

- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపాల్ ఇ. నారాయణగౌడ్



**మక్తల్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రయోగశాల అవసరాల కోసం జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక ప్రత్యేక చొరవ చూపారు. కళాశాలలో ల్యాబొరేటరీ పరికరాల కొనుగోలు నిమిత్తం డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి రూ. 6,82, 462/- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇ. నారాయణగౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల శాస్త్ర విజ్ఞాన ప్రయోగాల మెరుగుదలకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకకు విద్యార్థులు, అధ్యాపక బృందం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పారదర్శకతతో త్వరలోనే ఈ ల్యాబ్ పరికరాలను కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

